**New Pattern**

**22T(A)**

# SOCIAL STUDIES, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 Hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు :**

1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 నిముషాలు, జవాబులు వ్రాయడానికి 2.30 గం.లు కేటాయించబడింది.
2. **పార్టు–A** ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు వ్రాయాలి.
3. **పార్టు–A** ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చు.
4. **Map** మరియు **పార్టు–B** (బిట్ పేపర్) లను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 30***

### SECTION - I

*4×1=4*

**సూచనలు :** 1. క్రింది **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు.

1. భారతదేశంలో మొదటి సాధారణ ఎన్నికల నిర్వహణలో నిరక్షరాస్యతా సమస్యను ఎన్నికల సంఘం ఏ విధంగా అధిగమించింది?

2. వివాదాల పరిష్కారానికి సంబంధించి లోక్ అదాలత్ వలన కలిగే ఏవైనా రెండు ప్రయోజనాలను పేర్కొనండి.

3. ఎన్.టి. రామారావు ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకాలు కొన్ని మార్పులతో నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్నాయి?

4. జర్మనీలో యూదుల పట్ల హిట్లర్ ప్రవర్తనకు సంబంధించి మీ అభిప్రాయాన్ని తెలపండి.

## SECTION - II

*5×2=10*

**సూచనలు:**


1. క్రింది **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

**5.** భారతదేశము, పాకిస్తాన్‌ల మధ్య శాంతి ఇరుదేశాల అభివృద్ధికి అవసరం. ఎందువలన? ఇటీవలి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని వివరించండి.

**6.** సమాచార హక్కు చట్టము ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా సుసంపన్నం చేస్తుందో వివరించండి.

**7.** 20వ శతాబ్దాన్ని 'తీవ్ర సంచలనాల యుగము' అని పిలవడాన్ని సమర్థించే ఏవైనా రెండు సంఘటనలను పేర్కొనండి.

**8.** క్రింది పటాన్ని పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు రాయండి.




**ప్రశ్న :** బ్రిటిష్ పాలకులు తమ 'విభజించి పాలించు' అనే సిద్ధాంతాన్ని నైజీరియాలో ఏ విధంగా అమలు పరచగలిగారు?

**9.** క్రింది సమాచారం ఆధారంగా దిగువ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

| | |
|---|---|
| విపి సింగ్, చంద్రశేఖర్‌లతో జనతాదళ్ ప్రభుత్వాల ఏర్పాటు | 1989 |
| మండల కమీషన్ సిఫారసుల అమలుకు నిర్ణయం | 1989 |
| రామజన్మభూమి రథయాత్ర | 1990 |
| రాజీవ్ గాంధీ హత్య, పివి నరసింహారావు ప్రధానమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం | 1991 |
| ఆర్థిక సరళీకరణ విధానాలు | 1990 |
| బాబ్రి మస్జీద్ కూల్చివేత | 1992 |
| దేవెగౌడ, ఐకె గుజ్రాల్‌లు ప్రధానమంత్రులుగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం | 1996 |
| ఎబి వాజ్‌పేయి నేతృత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం | 1998 |

*(i)* బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో గల ప్రధానమంత్రి పేరు తెలపండి.

*(ii)* సంకీర్ణ ప్రభుత్వాలకు రెండు ఉదాహరణలివ్వండి.

## SECTION - III

*4×4=16*

**సూచనలు:** 1. క్రింది **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

**10. (A)** ప్రపంచ యుద్ధాల పరిణామాలను వర్ణించండి.

**(లేదా)**

**(B)** అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజల జీవితాలను ప్రపంచీకరణ, నయా ఉదారవాద విధానాలు ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయో వివరించండి.

**11. (A)** క్రింది ఇచ్చిన పేరాగ్రాఫును చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నకు జవాబు రాయండి.

> శాంతి, సౌభ్రాతృత్వం అనే సందేశాలను పంచుతూ గాంధీజీ శిబిరాలలోనూ, ఆసుపత్రులలోనూ తలదాచుకుంటున్న అల్లర్లకు గురైన ప్రజల మధ్య గడిపాడు. తను ఇంతగా కష్టపడింది ఇటువంటి స్వేచ్ఛ, స్వరాజ్యాల కోసం కాదు. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతిపిత ఎటువంటి సంబరాలూ చేసుకోలేదు. నిరాహారదీక్ష చేసాడు.

**ప్రశ్న:** నూతన దేశం పాకిస్తాన్ ఏర్పాటు కావడంతో కొత్తగా గీసిన సరిహద్దు రేఖకు ఇరువైపులా గల ప్రజలు ఎదుర్కొనవలసి వచ్చిన పరిస్థితుల గురించి వ్యాఖ్యానించండి.

**(లేదా)**

**(B)** డా॥ బి.ఆర్. అంబేద్కర్ వెలువరించిన దిగువ అభిప్రాయం మీద మీ వ్యాఖ్యలను రాయండి.


> 1950, జనవరి 26న మనం వైరుధ్యాలతో కూడిన జీవనంలోకి ప్రవేశించబోతున్నాం. రాజకీయాల్లో సమానత్వం ఉంటుంది, కానీ సామాజిక, ఆర్థిక అంశాల్లో అసమానత్వం ఉంటుంది.

**12.** **(A)** క్రింద ఇవ్వబడిన సమాచారానికి ఒక కమ్మీ రేఖాచిత్రము గీయుము.

| కాల వ్యవధి | జరిగిన రాజ్యాంగ సవరణల సంఖ్య |
|---|---|
| 1951–60 | 7 |
| 1961–70 | 15 |
| 1971–80 | 22 |
| 1981–90 | 22 |
| 1991–2000 | 16 |
| 2001–13 | 17 |

**(లేదా)**

**(B)** క్రింద ఇవ్వబడిన గ్రాఫ్ లోని సమాచారాన్ని విశ్లేషిస్తూ కొన్ని వాక్యాలు వ్రాయండి.




**13.** **(A)** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లోని శాశ్వత సభ్య దేశాలలో ఏవైనా నాలుగింటిని మీకు ఇవ్వబడిన ప్రపంచ పటం మీద గుర్తించండి.

**(లేదా)**

**(B)** మీకివ్వబడిన **ప్రపంచ పటంలో** ఈ క్రింది వానిని గుర్తించండి.

1. పోర్చుగల్     2. నైజీరియా

3. చిలీ     4. జపాన్

This Question Paper contains 4 Printed Pages.

**New Pattern**

**22T(B)**

# SOCIAL STUDIES, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 Hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**గమనిక :** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి **Part-B** ప్రశ్నపత్రాన్ని **Part-A** జవాబు పత్రానికి జత చేయుము.

## Part-B

***Time : 30 minutes*** ***Marks : 10***

**సూచనలు:**

1. సరియైన జవాబును ఎన్నుకొని వాటికెదురుగా ఉన్న అక్షరాన్ని A, B, C మరియు D లలో ఒక దానిని, CAPITAL LETTERS ద్వారా గుర్తించుము.
2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు కేటాయించడమైనది.
3. కొట్టివేతలు, దిద్దడం వంటివి పరిగణనలోకి తీసుకోబడవు.
4. అన్ని ప్రశ్నలకు సమాధానము ఇవ్వవలెను.

## SECTION - IV

**సూచనలు :**

**1.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**2.** ప్రతి ప్రశ్నకు ½ మార్కు. *20×½=10*

**14.** క్రింది వానిలో స్టాలిన్‌కు సంబంధము లేని అంశము. [ ]

(A) వ్యవసాయంలో భూముల ఏకీకరణ

(B) 'కొత్త ఒప్పందము (న్యూడీల్)' ను ప్రకటించుట

(C) పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టుట

(D) వేగవంతమైన పారిశ్రామికీకరణ

**15.** యుద్ధాన్ని నివారించవలసిందిగా హిట్లరుకు విన్నపాన్ని పంపిన భారత జాతీయ నాయకుడు. [ ]

(A) సర్దార్ వల్లభాయ్ పటేల్ (B) సుభాష్ చంద్రబోస్

(C) మహాత్మా గాంధీ (D) జవహర్‌లాల్ నెహ్రూ

**16.** భారతదేశంలో రాజ్యాంగ సవరణ చేయు అధికారము వీరికి మాత్రమే కలదు. [ ]

(A) రాష్ట్రపతి (B) సుప్రీంకోర్టు

(C) పార్లమెంటు (D) పైవానిలో ఏదీ కాదు

**17.** జార్జి ఆర్వెల్ అన్న రచయిత 'యానిమల్ ఫాం' అన్న తన ప్రఖ్యాత వ్యంగ్య నవలలో క్రింది ఏ అంశాన్ని చిత్రీకరించాడు? [ ]

(A) ఆర్థిక మాంద్యం ప్రభావం నుండి రష్యా తప్పించుకోగలిగిన విధానము

(B) రష్యా విప్లవ ఆదర్శాలను USSR లో నీరుకార్చిన విధానము

(C) రష్యా తన పౌరులందరికీ పూర్తి ఉపాధిని కల్పించిన విధానము

(D) రష్యా వ్యవసాయ ఉత్పత్తి వృద్ధి చెందిన విధానము

**18.** క్రింది వారిలో ఎవరిని ఆధునిక చైనా నిర్మాతగా పరిగణిస్తారు? [ ]

(A) సన్ యట్-సేన్ (B) చియాంగ్ కై షేక్

(C) మావో జెడాంగ్ (D) డెంగ్ జియావోపింగ్

**19.** నైజర్ డెల్టాలో చమురు వెలికితీత వలన నైజీరియా సాధారణ ప్రజలు .......... [ ]

(A) బాగా ధనవంతులయ్యారు.

(B) పెద్దగా ఎటువంటి ప్రయోజనాన్నీ పొందలేదు.

(C) విస్తృత ఉపాధి అవకాశాలను పొందారు.

(D) ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందారు.

**20.** క్రింది ఈ కోరికను సాధించుకోవడానికి ముస్లిం లీగు 'ప్రత్యక్ష కార్యాచరణ' ను ప్రకటించింది. [ ]

(A) అన్ని సభలలోనూ ముస్లింలకు ప్రత్యేక స్థానాలు

(B) కేంద్ర కార్య నిర్వాహక వర్గ ముస్లిం సభ్యులను ఎంపిక చేసేందుకు ముస్లింలీగుకే సంపూర్ణ అధికారము

(C) పాకిస్తాన్ పేరిట ప్రత్యేక జాతీయ రాజ్యము

(D) పైవన్నీ

**21.** సంస్థానాల విలీన బాధ్యతను వీరికి అప్పగించారు. [ ]

(A) మహాత్మా గాంధీ (B) రాజేంద్రప్రసాద్

(C) అంబేద్కర్ (D) సర్దార్ వల్లభాయ్ పటేల్

**22.** క్రింది వానిలో రెండవ ప్రపంచ యుద్ధమునకు తక్షణ కారణము [ ]

(A) దురహంకార పూరిత జాతీయవాదము

(B) రహస్య ఒప్పందాలు

(C) ఫెర్డినాండ్ హత్య

(D) హిట్లర్ పోలండ్‌పై దాడి

**23.** భారతదేశం మరియు చైనాల మధ్య ఉన్న సరిహద్దు రేఖ [ ]

(A) రాడ్ క్లిఫ్ (B) డ్యూరాండ్ రేఖ

(C) మెక్ మోహన్ రేఖ (D) మాజినాట్ రేఖ

**24.** హిందీ వ్యతిరేక ఉద్యమం ఈ క్రింది రాష్ట్రంలో ప్రారంభమయింది. [ ]

(A) కేరళ (B) కర్ణాటక

(C) తమిళనాడు (D) ఆంధ్రప్రదేశ్

**25.** 1969లో అస్సాంలోని గిరిజన ప్రాంతాలతో ఏర్పాటు చేసిన కొత్త రాష్ట్రము. [ ]

(A) త్రిపుర (B) మణిపూర్

(C) మిజోరం (D) మేఘాలయ

**26.** నెహ్రూ ఉద్దేశంలో ప్రణాళికా రచన అనేది .......... [ ]

(A) కేవలం 'మంచి ఆర్థిక విధానము'

(B) కేవలం 'మంచి రాజకీయాలు'

(C) మంచి ఆర్థిక విధానం మాత్రమే కాక మంచి రాజకీయాలు కూడా

(D) ఒక కష్టమైన కార్యక్రమము

**27.** పేదలపై ఖర్చు పెడుతున్న ప్రతి రూపాయిలో కేవలం 15 పైసలు మాత్రమే వారిని చేరుతున్నదని అభిప్రాయపడిన ప్రధాని .......... [ ]

(A) ఇందిరా గాంధీ (B) లాల్‌బహదూర్ శాస్త్రి

(C) రాజీవ్ గాంధీ (D) వి.పి. సింగ్

**28.** భారత ప్రజాస్వామ్యంలో 1977 ఎన్నికలు చరిత్రాత్మకమైనవి. ఎందుకనగా .......... [ ]

(A) జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా ఈ ఎన్నికలలోనే ఓడిపోయింది.

(B) ఇవి మొట్టమొదటి బహుళపార్టీ ఎన్నికలు.

(C) ఇవి స్వేచ్ఛగా, స్వతంత్రంగా జరిగిన తొలి ఎన్నికలు.

(D) ఈ ఎన్నికలలోనే మొట్టమొదటగా ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాలను వాడారు.

**29.** క్రింది వానిలో రెండవ ప్రపంచ యుద్ధానికి సంబంధించి సరికాని వాక్యము. [ ]

(A) తీవ్రంగా నష్టపోయినవి ఐరోపా దేశాలు.

(B) అమెరికా పరిశ్రమలు బాగా దెబ్బతిన్నాయి.

(C) వలస పాలక శక్తులు తమ వలస పాలనను ఇక సమర్థించుకోలేక పోయాయి.

(D) వలస వ్యతిరేక పోరాటాలకు రష్యా పెద్దదిక్కుగా అవతరించింది.

**30.** ఐక్యరాజ్యసమితి ప్రస్తుత సభ్యదేశాల సంఖ్య .......... [ ]

(A) 191 (B) 192

(C) 193 (D) 194

**31.** ప్రస్తుతం ఆసియాలో బలపడుతున్న శక్తులుగా ప్రపంచం ఈ క్రింది వానిని గుర్తిస్తున్నది. [ ]

(A) చైనా మరియు భారతదేశం (B) చైనా మరియు పాకిస్తాన్

(C) ఆంధ్రప్రదేశ్ మరియు సింగపూర్ (D) భారతదేశము మరియు పాకిస్తాన్

**32.** మార్టిన్ లూథర్ కింగ్ నాయకత్వం లోని పౌరహక్కుల ఉద్యమానికి సంబంధించి క్రిందివానిలో ఏది సత్యము? [ ]

(A) వివక్షతతో కూడిన చట్టాలను ఉల్లంఘించడం.

(B) వివక్షతతో కూడిన సేవలను బహిష్కరించడం.

(C) శాంతియుత పద్ధతులను ఆచరించడం.

(D) పైవన్నీ.

**33.** 'అర్థవంతమైన అభివృద్ధి' కి సంబంధించి క్రిందివానిలో సరికాని అంశము. [ ]

(A) పర్యావరణరీత్యా దీర్ఘకాలం మనగలిగేలా ఉండడం.

(B) ప్రజలందరికీ న్యాయంగా ఉండడం.

(C) ఏ విధంగానైనా, ఏ మూల్యమునకైనా దేశం యొక్క ఆదాయాన్ని పెంపొందించడం.

(D) నిర్వాసితులయ్యే ప్రజల సమస్యలను పట్టించుకోవడం.